ChimataMusic.com
Patha Patala Parnasala

# రాధా.. అందించు నీ లేత పెదవి

చిత్రం: జేబుదొంగ (1975)

పాడినవారు: బాలు, సుశీల

సంగీతం: చక్రవర్తి

గీత రచయిత:

---

పల్లవి:

రాధా.. అందించు నీ లేత పెదవి

ఏహే.. లాలించు.. తీరాలి తనివి

గోపీ.. నాలోని అందాలు నీవి

ఓహో.. నీ రాగబంధాలు నావి

ChimataMusic.com
Patha Patala Parnasala

సరే.. పదా.. ఇటూ

మనసు పొంగినది.. మధువులూరినది.. మమత గుండెలో నిండిపోయినది

రాధా.. రాధా.. అందించు నీ లేత పెదవి

గోపీ.. నాలోని అందాలు నీవి

చరణం 1:

చెంపల్లోనా కెంపులున్నవి.. వంపుల్లోనా వలపులున్నవి.. ఇంపూ సొంపూ మధుర మధురమాయే

చెంపల్లోనా కెంపులున్నవి.. వంపుల్లోనా వలపులున్నవి.. ఇంపూ సొంపూ మధుర మధురమాయే

నీ పేరే తీయనైనది.. నీ రూపే కమ్మనైనది..

నీ మనసే చల్లనైనది.. నీ తోడే వెచ్చనైనది

హే.. సొగసు ఉయ్యాలలూగిందీ

ఓ ఓ.. వయసు వయ్యారమొలికిందీ

రాధా..

నాలోని అందాలు నీవి

గోపీ..

అందించు నీ లేత పెదవి

<u>చరణం 2:</u>

మేనూ మేనూ వీణలైనవి.. మెల్లగ చేతులు మీటుతున్నవి.. ఏదో గానం మోగుతున్నదోయి

మేనూ మేనూ వీణలైనవి.. మెల్లగ చేతులు మీటుతున్నవి.. ఏదో గానం మోగుతున్నదోయి

చెలరేగే చిలిపి ఊహలు.. పులకించే పడుచుగుండెలు..

చిగురించే కొత్త ఆశలు.. పెనవేశే రెండు తనువులు

ఓ ఓ.. వలపు కెరటాల మునగాలి

హా.. హహా.. మధుర ప్రణయాల తేలాలి

ChimataMusic.com
Patha Patala Parnasala

రాధా.. అందించు నీ లేత పెదవి

గోపీ.. నాలోని అందాలు నీవి

సరే.. పదా.. ఇటూ

మనసు పొంగినది.. మధువులూరినది.. మమత గుండెలో నిండిపోయినది

రాధా..

నాలోని అందాలు నీవి

గోపీ..

అందించు నీ లేత పెదవి

రాధా..

గోపీ..